డీఎస్ మృతి తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటు

ఎమ్మెల్యే పద్మారావుగౌడ్

సికింద్రాబాద్,జూన్29: మాజీ మంత్రి, సీనియర్ రాజకీయవేత్త డి. శ్రీనివాస్ మృతి పట్ల మాజీ డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావు గౌడ్ సంతాపం వ్యక్తం చేశారు. సుదీర్ఘ కాలం రాజకీయాల్లో కొనసాగి వివిధ పదవులకు ఆయన వన్నె తెచ్చారని, తెలంగాణ రాష్ట్ర సాధనకు సహకరించారని పేర్కొన్నారు. ఆయన మృతి తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటని పేర్కొన్నారు. డీఎస్ కుటుంబ సభ్యులు, అభిమానులకు సానుభూతి తెలుపుతూ, ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు.

చర్లపల్లి కేంద్ర కారాగారంలో

జైల్ అదాలత్

కాప్రా, జూన్ 29: చర్లపల్లి కేంద్ర కారాగారంలో శనివారం జైల్ అదాలత్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి కోర్టు 6వ ఏఎంఎం సంబంధించిన మెజిస్ట్రేట్ బి.ఉషా క్రాంతి, 4వ ఏఎంఎం ఎల్‌బీనగర్ గోపిక నాగశ్రావ్య లు కారాగారం లోని 38 మంది ఖైదీలకు సంబంధించిన 33కేసులను పరిష్కరించినట్లు చర్లపల్లి కారాగారం వర్గాలు ఒక ప్రకటనలో తెలిపాయి. ఈ కార్యక్రమంలో కోర్టు సిబ్బంది, ఇతర సిబ్బందియే కాకుండా జైలు పర్యవేక్షణాధికారి సంతోష్‌కుమార్ రాయ్, జైలు డిప్యూటీ సూపరింటెండెంట్లు శశికాంత్, కాళిదాస్, రత్నం, జైలర్లు పరశురాం, సత్తయ్య, సాయిసురేష్ బాబు, పాల్గొన్నారు.

అసౌకర్యం కలుగకుండా అభివృద్ధి పనులు

జూబ్లీహిల్స్, జూన్ 29: ప్రజలకు అసౌకర్యం కలుగకుండా అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తిచేయాలని నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి పేర్కొన్నారు. బంజారాహిల్స్ ఎన్‌బీ టీనగర్‌లో శనివారం ప్రధాన రోడ్డు పనులను పరిశీలించారు. వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున పనులు త్వరగా పూర్తిచేయాలని అధికారులను, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు.

ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యం

- సమస్యల పరిష్కారానికి కృషి
- కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేశ్

మారేడ్‌పల్లి లోహియానగర్ బస్తీలో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే శ్రీ గణేశ్

మారేడ్‌పల్లి, జూన్ 29: నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేశ్ అన్నారు. శనివారం మోండా డివిజన్, మారేడ్‌పల్లిలోని లోహియా నగర్, అంబేద్కర్ నగర్ బస్తీలో జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులతో కలిసి ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా బస్తీల్లో నాలుగు రోజులకు ఒకసారి నీరు వస్తుందని, తాగునీటితో కలుషిత నీరు సరఫరా అవుతుందని, డబుల్ బెడ్ రూం ఇండ్లు రాలేదని పలువురు ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఆయా పనులకు ఏమైనా నిధులు అవసరం ఉంటే ఎమ్మెల్యే బడ్జెట్ నుంచి నిధులు కేటాయించి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపనున్నట్లు ఆయన చెప్పారు. కంటోన్మెంట్‌లో నెలకొన్న సమస్యలన్నీ పరిష్కారం కావాలంటే అన్నిశాఖల అధికార యంత్రాంగం, సిబ్బంది పూర్తి స్థాయిలో పనిచేస్తేనే అవి పరిష్కారానికి నోచుకుంటాయన్నారు. ఇండ్లు లేని నిరుపేదలందరికి సీఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడి ఇండ్లను నిర్మించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నగేశ్ యాదవ్, బద్రీనాథ్ యాదవ్, సంతోష్ యాదవ్, శ్యాంసుందర్‌రెడ్డి, బాబురావు, సాంబయ్య, ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

కంటోన్మెంట్ నియోజకవర్గం సమగ్రాభివృద్ధికి కృషి

అంబేద్కర్ యువక సంఘం సామాజిక భవనంలో ఎమ్మెల్యే శ్రీ గణేశ్‌ను సన్మానిస్తున్న అధ్యక్షుడు బీఆర్ఎస్ శ్రీనివాస్, తదితరులు

బొల్లారం, జూన్ 29 : కంటోన్మెంట్ నియోజకవర్గం సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నామని స్థానిక ఎమ్మెల్యే శ్రీ గణేశ్ అన్నారు. శనివారం బొల్లారం బజార్‌లో బాబా సాహేబ్ అంబేద్కర్ యువక సంఘం ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నామని,బోర్డు అధికారులు సహకారం కూడా ఉండాలని, అధికారులు తమ వంతు ప్రయత్నాలు చేయాలని కోరారు. అన్ని వర్గాలకు సామాజిక భవనాలను దశల వారీగా నిర్మించేందుకు కృషి చేస్తానని పేర్కొ న్నారు. అంబేద్కర్ యువక సంఘంలో మెరుగైన వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ వేణు గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు నరసింహన్, ఖదీర్‌వన్, యువక సంఘం అధ్యక్షుడు బీఆర్ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నర్సింగరావు, నగేశ్, అశోక్, విశాల్, తదితరులు పాల్గొన్నారు.

పౌర హక్కులపై అవగాహన పెంచుకోవాలి

రాజ్యాంగం కల్పించిన హక్కులపై అవగాహన కల్పిస్తున్న అధికారులు, నాయకులు

అమీర్‌పేట్, జూన్ 29 : రాజ్యాంగం కల్పించిన హక్కులపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని బీఆర్ఎస్ నాయకులు గొలుసుల సత్యనారాయణ పేర్కొన్నారు. ప్రతి నెల నిర్వహించే పౌర హక్కుల దినోత్సవాన్ని శనివారం అమీర్‌పేట్ డివిజన్‌లోని గంగుబాయి బస్తీలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెవెన్యూ అధికారులు ప్రతి నెల నిర్వహించే పౌరహక్కుల అవగాహన కార్యక్ర మాలు అణగారిన వర్గాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శ్యామ్‌కుమార్, పౌర హక్కుల విజిలెన్స్ అండ్ మానిటరింగ్ విభాగం ప్రతినిధి డి.అనంతరెడ్డి, వివిధ బస్తీలకు చెందిన నాయకులు పాలడుగు శ్రీనివాస్, గుడిగె శ్రీనివాస్‌యాదవ్‌తో పాటు రెవెన్యూ కార్యాలయ సిబ్బంది, గంగుబాయి బస్తీతోపాటు చుట్టుపక్కల బస్తీల నివాసితులు పాల్గొన్నారు.

బొల్లారం బైసన్ డివిజన్ ఆర్మీ ఆడిటోరియంలో శనివారం బేగంపేట ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు రోడ్డు భద్రత జాగ్రత్తలు, ట్రాఫిక్ నిబంధనలపై ఆర్మీ సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్మీ అధికారులు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.
– బొల్లారం, జూన్ 29

1న మహిళా ఆరోగ్యంపై అవగాహన రన్

ఖైరతాబాద్, జూన్ 29: మహిళా ఆరోగ్యంతోనే ఆరోగ్యవంతమైన స మాజం నిర్మితమవుతుందని అమ్మని ఫౌండేషన్ ఆధ్వర్యంలో జూలై 1న నెక్లెస్‌రోడ్‌లోని పీపుల్స్‌ప్లాజా వద్ద అవగాహన 5కే రన్ నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు ఆమని తెలిపారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో కార్యక్రమ పోస్టర్లను ఫౌండేషన్ ఉపాధక్షురాలు భారతి, కోశాధికారి యమున, సహాయ కార్యదర్శి వెంకట్‌రెడ్డి, సామాజికవేత్త భోగరాజుతో కలిసి ఆవిష్కరించారు.

ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న కాలనీవాసులు

నాలా పునర్నిర్మాణ పనులు ప్రారంభించాలి

అమీర్‌పేట్, జూన్ 29 : అర్ధంతరంగా నిలిచిపోయిన అమీర్‌పేట్ డివిజన్, గాయత్రి నగర్ నాలా పునర్నిర్మాణ పనులను ప్రారంభించాలని మాజీ కార్పొరేటర్ శేషుకుమారి కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తలసాని శ్రీనివాస్‌యాదవ్ గాయత్రినగర్ నాలా పునర్నిర్మాణ పనుల నిమిత్తం రూ. 1.5 కోట్ల నిధులను మంజూరు చేయడం జరిగిందని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇందుకు సంబంధించిన పనులు వేగంగా జరిగినా, ప్రభుత్వం మారేసరికి పనులు పూర్తిగా నిలిచిపోయాయన్నారు. పనులు అసంపూర్తిగా నిలిచిపోవడంతో చిన్న వర్షం పడినా నాలా పరిసర ప్రాంతాలు నీట మునిగిపోతున్నాయన్నారు. ఈ విషయాన్ని శనివారం ఉదయం కాలనీ నివాసితులతో కలిసి ఆమె ఎమ్మెల్యే తలసానిని కలిసి వివరించారు. నాలా పునర్నిర్మాణ పనులకు సంబంధించిన అంశాలను సంబంధిత ఉన్నతాధికారులతో ఎమ్మెల్యే ఫోన్‌లో మాట్లాడ డం జరిగిందని, త్వరలోనే బీఆర్ఎస్ నాయకులు, కాలనీవాసులతో కలిసి ఉన్నతాధికారులను కలిసి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో గాయత్రినగర్ అధ్యక్షుడు వినోద్, బీఆర్ఎస్ నాయకులు కూతురు నర్సింహ తదితరులున్నారు.

టీజీపీసీబీలో 36 ఏళ్ల పాటు డ్రైవర్‌గా పని చేసిన మహ్మద్ అబ్దుల్ రహీమ్.. సంస్థకు అంకిత భావంతో తనవంతు సేవలందించారని టీజీపీసీబీ సీఈ రఘు పేర్కొన్నారు. శనివారం పదవీ విరమణ చేసిన అబ్దుల్ రహీమ్‌ను అతని సతీమణితో కలిపి ఉద్యోగులు సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీఈ రఘు మాట్లాడుతూ.. అబ్దుల్ రహీమ్ తన విశ్రాంత జీవితాన్ని సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. – అమీర్‌పేట్, జూన్ 29

సర్కారు దవాఖానలో సౌకర్యాలు కల్పించాలి

మల్కాజిగిరి, జూన్ 29: మల్కాజిగిరి ప్రభుత్వ దవాఖానలో మెరుగైన ఆరోగ్య సేవలను ప్రభుత్వం అందుబాటులో పెట్టాలని మల్కాజిగిరి మండల ఐద్వా అధ్యక్షురాలు నాగమని అన్నారు. శనివారం మల్కాజిగిరిలోని ప్రభుత్వ దవాఖానలో చికిత్స కోసం వచ్చిన రోగులను వైద్య సేవల గురించి ఐద్వా నాయకులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు నాగమణి మాట్లాడుతూ దవాఖానకు చికిత్సల కోసం వచ్చిన రోగులకు ఇక్కడ మందులు ఇవ్వడంలేదని, బయట మెడికల్ షాపులో తీసుకోవాలని పంపిస్తున్నారని అన్నారు. అన్ని మందులు ఇక్కడ అందుబాటులో పెట్టాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి మంగ, రాజలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి..

డిప్యూటీ మేయర్‌కు వినతిపత్రం అందజేస్తున్న మినీ లారీ అసోసియేషన్ సభ్యులు

ఉస్మానియా యూనివర్సిటీ, జూన్ 29: తమ సమస్యలు పరిష్కరించాలని విజయ డెయిరీలో సుదీర్ఘకాలంగా సేవలందిస్తున్న మినీ లారీ అసోసియేషన్ సభ్యులు కోరారు. ఈ మేరకు శనివారం వారు తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంపు కార్యాలయంలో డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతె శోభన్‌రెడ్డిలను కలిసి వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ.. డెయిరీ ట్రాన్స్‌పోర్ట్ కోసం 2012 మోడల్ వాహనాలను మాత్రమే వినియోగించాలని డెయిరీ యాజమాన్యం నిబంధన విధించిందని, 2010 వాహనాలను సైతం వినియోగించేలా నిబంధనలు మార్చాలని కోరారు. దీనికి డి ప్యూటీ మేయర్ సానుకూలంగా స్పం దించి, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య ను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

సికింద్రాబాద్, జూన్ 29: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని బీజేసీ నాయకుడు అజయ్ నాయుడు అన్నారు. బ్రాహ్మణ బస్తీలో హరిత హారం పేరిట మొక్కలు నాటే కార్యక్రమాన్ని శనివారం చేపట్టారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ బస్తీలో విద్యార్థులతో కలసి మొక్కలు పాటారు. కాలుష్య నివారణకు సికింద్రాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రస్తుత వర్షా కాలంలో మొక్కలు నాటే కార్యక్రమాలు ముమ్మరం చేస్తునట్లు అజయ్ నాయుడు పేర్కొన్నారు. కాలుష్య నివారణకు మొక్కల పెంపకమే శరణ్యమని అన్నారు. మొక్కలు నాటడంతోపాటు వాటిని సంరక్షించి, వాటి బాధ్యతను కూడా తీసుకోవాలని సూచించారు.

బ్రాహ్మణబస్తీలో విద్యార్థులతో కలసి మొక్కలు నాటుతున్న బీజేపీ నేతలు

ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలి ..

రాణిగంజ్ చౌరస్తాలో ఆటో డ్రైవర్లకు సూచనలిస్తున్న ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఉపాశంకర్

బేగంపేట్ జూన్ 29: ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలని మహంకాళి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఉపాశంకర్ సూచించారు. శనివారం సికింద్రాబాద్ రాణిగంజ్ ఎక్స్ రోడ్డు వద్ద ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఆటో డ్రైవర్లు యూనిఫాం ధరించాలని, ట్రాఫిక్ సిగ్నల్ జంప్ చేయరాదని, అలాగే పరిమితికి మించి స్కూల్ విద్యార్థులకు ఆటోలో తీసుకు వెళ్లవద్దని సూచించారు. నిబంధనలు పాటించనివారిపై చర్యలుంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూసీ ఆటో యూనియన్ ప్రతినిధులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

బోనాలను ఘనంగా నిర్వహిస్తాం..

మల్కాజిగిరి, జూన్ 29: బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ అన్నారు. శనివారం అమ్మవారి ఆలయం వద్ద బోనాల ఉత్సవాల ఏర్పాట్లను కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడుతూ భక్తులకు ఇబ్బందులు రాకుండా ఏర్పాటు చేస్తున్నామన్నారు. హైమాస్ట్ లైట్లు, తాగు నీరు, పారిశుధ్య నిర్వహణ, గుంతలు పడిన రోడ్లకు మరమ్మతులు చేయిస్తున్నామని అన్నారు. విద్యుత్ శాఖ, వాటర్ వర్క్స్, మున్సిపల్ సిబ్బంది పనులను పరిశీస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ వెంకటేష్, వాటర్ వర్క్స్ అధికారి అజయ్, రాము, నాయకులు సునీల్, సంతోష్ పాల్గొన్నారు.

రైతాంగానికి సేవ చేయడం అదృష్టం

వ్యవసాయ యూనివర్సిటీ, జూన్ 29: దేశానికి అన్నం పెట్టే రైతుకు ప్రత్యక్ష, పరోక్షంగా సేవ చేయడం మనం అదృష్టంగా భావించాలని, రాజేంద్రనగర్ ప్రొ.జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ రఘురామిరెడ్డి అన్నారు. ఉద్యోగ విరమణ పొందుతున్న వారిని సన్మానించారు. వారు అనుక్షణం, అంకిత భావం, నిజాయితీతో పనిచేరని గుర్తుచేశారు. విశ్వవిద్యాలయం డీన్ ఆఫ్ అగ్రికల్చర్ డాక్టర్ సీమ, విస్తరణ విభాగం సంచాలకులు డాక్టర్ వి.సుధారాణి, ఆఫీస్ సబారర్డినేట్ వి.అశోక్‌లకు వీడుకోలు సమావేశం ఏర్పాటు చేశారు. వారు అందించిన సేవలను అభినందించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

నీట్ పరీక్షను రద్దు చేయాలి

బోడుప్పల్, జూన్29: నీట్ పరీక్షా పేపర్ లీకేజీ, జరిగిన అవకతవకలపై కేంద్రప్రభుత్వం క్షమాపణ చెప్పి తిరిగి పరీక్షలు నిర్వహించాలని ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు సత్యప్రసాద్ డిమాండ్ చేశారు. శనివారం బోడుప్పల్‌లో జరిగిన మండల సమితి సమావేశంలో ఆయన మాట్లాడుతూ ....దేశవ్యాప్తంగా నీట్ పరీక్ష రాసిన 24లక్షల మంది జీవితాలతో కేంద్రప్రభుత్వం ఆడుకుంటుందని, ఇప్పటికైనా నీట్ పరీక్షను రద్దుచేసి తిరిగి నిర్వహించాలని డిమాండ్ చేశారు.

తిరుమలగిరి చెరువు సుందరీకరణకు ప్రత్యేక చర్యలు

బోర్డు బ్రిగేడియర్ సోమశంకర్, సీఈఓ మధుకర్ నాయక్

తిరుమలగిరి చెరువు వద్ద మురుగు నీరు పంప్‌హౌస్‌ను ప్రారంభిస్తున్న బోర్డు బ్రిగేడియర్ సోమశంకర్, సీఈఓ మధుకర్ నాయక్, ఎమ్మెల్యే శ్రీ గణేశ్

బొల్లారం,జూన్ 29: తిరుమలగిరి చెరువు సుందరీకరణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కంటోన్మెంట్ బోర్డు బ్రిగేడియర్ సోమ శంకర్, సీఈఓ మధుకర్ నాయక్ అన్నారు. శనివారం ఏడో వార్డు పరిధిలోని మలనీ ఎన్‌క్లేవ్‌లో ఉన్న తిరుమలగిరి చెరువు చుట్టూ రింగ్ సేవర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారితోపాటు ఎమ్మెల్యే శ్రీ గణేశ్ హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా బ్రిగేడియర్ సోమ శంకర్ మాట్లాడుతూ.. సికింద్రాబాద్ కంటోన్మెంట్, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ సంయుక్త సహకారంతో 15ఫైనాన్స్ కమిషన్ నిధులతో తిరుమలగిరి చెరువు పునరుద్ధరణ పనులు చేపట్టడం జరిగిందన్నారు. దానిలో భాగంగానే చెరువు అంచున 450మి.మీ డయా రింగ్ వేయడంతో మురుగునీరు చెరువులోకి ప్రవేశించకుండా సమీపంలో చిన్న కమేళా బస్తీలోకి వెళ్లకుండా, పంప్‌హౌస్ నిర్మించామన్నారు. దీంతో మురుగు నీటిని ఎత్తివేసేందుకు వీలుగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

- రైతు భరోసా కోసం అన్నదాతల సూచనలు,సలహాలు స్వీకరణ
- హాజరైన రైతులు

శామీర్‌పేట, జూన్ 29 : రైతు సంక్షేమానికి సొసైటీ, ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నాయని శామీర్‌పేట వ్యవసాయదారుల సేవా సహకార సంఘం చైర్మన్ రామిడి మధుకర్‌రెడ్డి అన్నారు. శామీర్‌పేటలోని సొసైటీ కార్యాలయంలో రైతుబంధు పథకంపై రైతులతో సలహాలు, సూచనలు సేకరించేందుకు ప్రత్యేక సర్వసభ్య సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రైతు సమస్యల పరిష్కారంతో పాటు రైతు సంక్షేమానికి సొసైటీ ముందుండి పని చేస్తుందన్నారు. ప్రభుత్వం అందించనున్న సంక్షేమాలు, అభివృద్ధి కార్యక్రమాలను రైతులకు ఎప్పటికప్పుడు అందజేస్తామన్నారు. ఈ రోజులు తెలంగాణ ప్రభుత్వం అమలు చేసే రైతుబంధుపై రైతులకు సలహాలు, సూచనలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీఈవో నర్సింలు, సొసైటీ వైస్ చైర్మన్ ఐలయ్యయాదవ్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

కీసర: రైతు భరోసా పథకం అమలు కోసం రైతుల నుంచి పలు సూచనలు స్వీకరిస్తున్నామని డీసీఓ రాజేందర్‌రెడ్డి తెలిపారు. మండల సహకార సంఘం కార్యాలయంలో ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ రామిడి ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన శనివారం రైతు మహాజనసభ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతుల సౌకర్యార్థం మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న రైతుల జాబితాను తీసుకొని ప్రభుత్వానికి నివేదిక అందిస్తామన్నారు. అర్హులైన రైతులను ప్రభుత్వం ఎంపిక చేస్తుందన్నారు. రైతులందరు మండల వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో పేర్లను నమోదు చేయించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ రామిడి ప్రభాకర్‌రెడ్డి, వైస్ చైర్మన్ బుచ్చిరెడ్డి, డైరెక్టర్‌లు ధర్మా, మల్లేశ్, బిట్ల అమారావతి, పోచిరెడ్డి పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

వేదిక్ విద్యాలయంలో 32 ఏండ్లనాటి విద్యార్థుల సందడి.. స్కూల్‌కు 6 లక్షల విరాళం.. 18 మంది అనాథ చిన్నారుల దత్తత

ఆత్మీయ సమ్మేళనంలో 32 ఏళ్ల తర్వాత కలుసుకున్న విద్యార్థులు

పూర్వ విద్యార్థులు ఇచ్చిన రూ. 6లక్షల చెక్కుతో స్కూల్ టీచర్లు

సికింద్రాబాద్, జూన్ 29 : సీతాఫల్‌మండి ఆర్య సమాజ్ ప్రాంగణంలోని వేదిక్ విద్యాలయం హైస్కూల్‌లో 1992లో పదవ తరగతి చదివిన 80 మంది విద్యార్థులు 32 ఏండ్ల తర్వాత శనివారం కలుసుకున్నారు. స్కూల్ ప్రాంగణంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి..పరస్పరం ఆత్మీయంగా పలకరించుకొని, యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. దేశంలోని పలు రాష్ట్రాలతో పాటు అమెరికా, యూకే, యూఏఈ, సింగపూర్, ఆస్ట్రేలియా లాంటి దేశాల్లో స్థిరపడ్డవారు కూడా ఈ ఆత్మీయ సమ్మేళనానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆత్మీయ సమ్మేళనంలో తమ స్కూల్ టీచర్లను శాలువాలు, మెమోంటోలతో సత్కరించి.. స్కూల్ అభివృద్ధికి రూ.6 లక్షల విరాళం చెక్కును పాఠశాల నిర్వాహకులకు అందచేశారు. అలాగే కరోనా పాండమిక్‌లో తల్లిదండ్రులను కోల్పోయి, అనాథలుగా మిగిలిన 18 మంది చిన్నారులను చేరదీసి, వారిని దత్తత తీసుకున్నారు. టెన్త్ క్లాస్ వరకు వారికి తామే ఖర్చులు భరిస్తామన్నారు.

స్కూల్‌కు ఈసందర్భంగా కొనుగోలు చేసిన అటోమెటిక్ జిరాక్స్ మెషిన్‌ను అందజేసినట్లు అప్పటి విద్యార్థులు హరిప్రసాద్, సజేశ్, మధు (యూఎస్ఏ), ప్రకాశ్, శివకుమార్, జ్యోతి, చంద్రశేఖర్‌లు తెలిపారు.

కలెక్టర్‌కు వినతి..

ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో మౌలిక వసతులు కల్పించాలని,అన్ని పాఠశాలలో పలు అభివృద్ధి పనులు చేపట్టాలని కోరుతూ శనివారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జిల్లా కలెక్టర్ గౌతంను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు,కాసం మహిపాల్‌రెడ్డి,ఫైళ్ల ప్రవీణ్,నేమూరి మహేశ్‌గౌడ్,కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.
– రామంతాపూర్,జూన్ 29

నూతన చట్టాలపై అవగాహన

ఘట్‌కేసర్,జూన్29: నూతన నేర న్యాయ చట్టాలపై రాచకొండ కమిషనరేట్ పరిధిలోని ఉన్నతాధికారులకు శనివారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని ఘట్‌కేసర్ పోలీస్టేషన్ పరిధిలోని విజ్ఞాన భారతి కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జూలై1 నుంచి భారత ప్రభుత్వం నూతన నేరన్యాయ చట్టాలు 2023 అమలులోకి రానున్న నేపథ్యంలో కేసుల దర్యాప్తు,విచారణలో పాటించాల్సిన నూతన విధానాల పై సంపూర్ణ అవగాహనపై ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయ నిపుణు డు హైకోర్టు అడ్వకేట్ సురేష్ పాల్గొని అవగాహన కల్పించారు. రాచకొండ కమిషనర్ తరు ణ్ జోషి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన నూతన చట్టాలపై దేశం అంతర్గత భద్రతలో నూతన శకాన్ని ప్రారంభించనుందని తెలిపారు.

నేడు బండ్లగూడలో వన మహోత్సవం

బండ్లగూడ, జూన్ 29: బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు కమిషనర్ శరత్‌చంద్ర తెలిపారు. పీఅండ్‌టీకాలనీలో ఆదివారం ఉదయం డివైడర్‌పై మొక్కలు నాటనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు, స్థానికులు పాల్గొనాలని ఆయన కోరారు.